క్లుప్తంగా

కేఎంసీలో కంట్రోల్ రూమ్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్నందున అత్యవసర సహాయం కోసం కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సేవల కోసం 79012 98265, 98664 92029 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అన్నప్రసాద వితరణ



అన్నప్రసాద వితరణ చేస్తున్న క్లబ్ బాధ్యులు

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల మెఫీ మానసిక దివ్యాంగుల కేంద్రంలో 40 మంది పిల్లలకు లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యాన మంగళవారం అన్నప్రసాద వితరణ చేశారు. క్లబ్ కార్యదర్శి వేములు హనుమంతరావు కుమారుడు పుట్టిన రోజు ఈ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణారెడ్డి, కోశాధికారి జి.జనార్దన్, సభ్యులు పాయల నాగేశ్వరరావు, కె.గోపాల్‌రావు, కె.విశ్వేశ్వరరావు, సోమశేఖర్, కల్పన, భారతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సంబరాలు



పాలాభిషేకంలో పాల్గొన్న వీఆర్‌ఏలు

కూసుమంచి: వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయడంతో పాటు వారికి పేస్కేలు అమలు చేసి వివిధ శాఖల్లో సర్దుబాటు చేసినందున మండలానికి చెందిన వీఆర్‌ఏలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తహసీల్దార్ వీవీ శకుంతలతో పాటు ఇతర సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

'హార్వెస్ట్'లో మాక్ ఎన్నికలు

ఖమ్మం సహకారనగర్: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. పాఠశాలలో మంగళవారం ఎన్నికలు నిర్వహించగా ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిజమైన ఎన్నికలను తలపించేలా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులు వీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా వాయిదా

కూసుమంచి: కూసుమంచిలోని ఎస్‌వీఎస్ కళాశాలలో రాజ్యసభ సభ్యుడు, హెటిరో గ్రూప్ అధినేత డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి సౌజన్యంతో హెటిరో గ్రూప్ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించే మెగా జాబ్‌మేళా వాయిదా పడింది. ప్రస్తుం ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాయిదా వేశామని, త్వరలో నిర్వహణ తేదీని ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	ఓపెన్ హైమర్
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	హత్య
శ్రీనివాస	హిండింబ

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	114	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	50	పాలకూర	3
పచ్చిమిర్చి	76		20
కాకర	46	చుక్కకూర	3
సొరకాయ	36		20
బీర	50	తోటకూర	2
దొండ	16		10
పొట్లకాయ	50	గోంగూర	2
చిక్కుడు	46		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	26		10
క్యాలీఫ్లవర్	50	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		20
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	56		20
క్యాప్సికం	96	-ఖమ్మం వ్యవసాయం	

సగం సీసీ.. సగం మట్టి..



సగం సీసీతో ఉన్న రోడ్డు

రఘునాథపాలెం గణేష్ టౌన్‌షిప్‌లో అంతర్గత రోడ్లు అధ్వానం

- బురదలో వెళ్లలేక స్థానికుల ఇక్కట్లు
- తాగు నీరు, వీధి దీపాలు లేవని ఆవేదన
- పట్టించుకోని పాలకులు



బురదమయంగా మారిన మట్టి రోడ్డు

ఖమ్మంఅర్బన్: ఇటు ఖమ్మం.. అటు రఘునాథపాలెంకు సరిహద్దున ఉన్న గణేష్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న రహదారి పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ వీధిలో ముప్పై కుటుంబాల వరకు నివాసముంటుండగా.. ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రోడ్డు నుంచి లింక్‌రోడ్డుగా గతంలో కొంతదూరం సీసీ రోడ్డు వేశారు. కానీ మిగతాది మట్టి పోసి వదిలేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఆ రోడ్డంతా బురదమయంగా మారడంతో అటు స్థానికులు, ఇటు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇది సీసీ రోడ్డా? లేదా మట్టి రోడ్డా? అని చెప్పుకోలేక స్థానికులు సందిగ్ధంలో పడ్డారు.

చినుకు పడితే చిత్తడే..

సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిగా చేపట్టకపోవడంతో మట్టి రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఏ చిన్న చినుకు పడినా.. బురద పేరుకుపోవడంతో పాటు ఆ గుంతలో వాహనదారులే కాక స్థానికులు వెళ్లలేని పరిధి నెలకొంది. ఫలితంగా చాలామంది వాహనాలను ఇళ్లకు దూరంగానే పార్క్ చేయాల్సి వస్తోంది. ఏటా పంచాయతీకి ఇంటి పన్నులు చెల్లిస్తున్నా.. మాకేంటి ఈ దుస్థితి అని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా పాలకులు పట్టించుకొని పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు, తాగునీరు, విద్యుత్ లైట్ల సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

సగం రోడ్డుతో ఇక్కట్లు..



తమ వీధిలో సగం రోడ్డును సీసీగా వేసి మిగిలిన రోడ్డును మధ్యలోనే వదిలేశారు. దీంతో మట్టి రోడ్డు గుంతలు పడి నీరు చేరి దమ్ముచేసిన వరి మడులు తరహాలో మారింది. ఈ రోడ్డులో ఇంటికి వెళ్లాలన్నా.. బయటకు పోవాలన్నా నరకంగా ఉంది. విద్యార్థులు, మహిళలు బాధలు వర్ణనాతీతం. బండి తీయాలంటేనే భయమేస్తోంది.

– జి.కిషోర్‌కుమార్, కాలనీవాసి

పన్నులు చెల్లిస్తున్నాం..



మేము ఇంటిపన్నులు చెల్లిస్తున్నాం.. అయినా కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దారుణం. మిషన్ భగీరథ నీరు రాదు.. వీధిలైట్లు లేవు.. రోడ్డు కూడా అసంపూర్తిగా మధ్యలో వదిలేశారు. మొదట రోడ్డు చూసి ఆనందపడి అంతలోనే బురదరోడ్డు చూసి బాధపడాల్సి వస్తోంది. మా బాధలను పాలకులు, అధికారులు పట్టించుకోవాలి.

– జి.రాజేశ్వరి, కాలనీవాసి

ఇళ్లకు దూరంగా పార్కింగ్..



సగం సీసీరోడ్డు.. సగం బురద రోడ్డుతో తమ వాహనాలు ఇంటి దగ్గరకు సక్రమంగా తీసుకుపోలేకపోతున్నాం. ఫలితంగా కొంతమంది ఇళ్లకు దూరంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. బురదలో నడకతో రాకపోకలు సాగిస్తున్నాం. తాగు నీరు అందడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్లు, నీరు, వీధిలైట్లు సమకూర్చాలి.

– మద్దెల రామ్మూర్తి, కాలనీవాసి

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ఖమ్మంరూరల్: రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి చొరవతో నిధులు మంజూరైనట్లు ఎంపీపీ బెల్లం ఉమ అన్నారు. మంగళవారం ఎంపీపీ కార్యాయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.5.50 కోట్లు, పొన్నేకల్ నుంచి మద్దులపల్లి వరకు మిగిలిపోయిన నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి రూ.7.70 కోట్లు, తీర్థాల వద్ద లోలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేయించారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ఉమ, నాయకులు

పత్తిలో నీరు నిల్వ ఉండొద్దు

రఘునాథపాలెం: గత కొన్నిరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో పత్తి తోటలో నీటి నిల్వలు లేకుండా దార్లు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఇంటూరి భాస్కరరావు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని హర్యాతండాలో జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంకతో కలిసి పత్తి పొలాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక వర్షాలతో నీరు నిలిచి పత్తి పైరు ఎర్రబారే అవకాశం ఉందని, దాన్ని అధిక మించడానికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేశ్యా, బాబు, ప్రసాద్, శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న ఏఓ, జెడ్పీటీసీ

'ఉప్పునూరి'కి నివాళి



నివాళులర్పిస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీ ఉద్యమాల ఉపాధ్యాయుడు ఉప్పునూరి సాంబశివరావు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యాన సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రూనాయక్, కోటేశ్ నాయక్, రెహమాన్, ఉపేంద్రబాయి, షేక్.నజీమా తదితరులు పాల్గొన్నారు. అలాగే బహుజన మహాసభ ఆధ్వర్యాన ఆ సంఘ జిల్లా కన్వీనర్ లిక్కి కృష్ణారావు, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పొడకంటి రాంబాబు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వెంకటేశ్వర్లు, డేవిడ్ రాజు, సుధాకర్, రాంబాబు, రామారావు, కోటి, బిచ్చు వెంకన్న, లింగయ్య, నరేష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ఉన్నత స్థానం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై

నేలకొండపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఎస్సై బి.సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు దుస్తులు, కేశాలంకరణ వంటివి విద్యావంతులుగా ఉండేలా తప్ప.. లోక ఆకర్షణకు బానిసలుగా మారొద్దని సూచించారు. ప్రతీ విద్యార్థికి మీ తల్లిదండ్రులే స్ఫూర్తి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ అధికారి ఆర్.ఆమోస్, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, భరత్, సూర్యప్రకాష్, లక్ష్మణ్, భాస్కర్, ఏసోబు, ప్రమోదు, అరుణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ ఆస్పత్రి కురుస్తోంది..!



ఆరు దశాబ్దాల క్రితం కట్టిన ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి భవనం చాలా చోట్ల పెచ్చులూడి తరచూ కురుస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భవనం రెండో అంతస్తు పైకప్పు నుంచి పలు చోట్ల నీరు కారుతోంది. దీంతో కార్యాలయ సిబ్బంది ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అలాగే దాని



పక్కన ఉన్న జనరల్ ఆస్పత్రి భవనం కూడా మూడు దశాబ్దాల క్రితం నిర్మించడంతో పలు ప్రాంతాల్లో వర్షపు నీరు పైనుంచి కారి నీరు నిలవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

- ఖమ్మం వైద్యవిభాగం

రేపటి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

రఘునాథపాలెం: పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 27న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్, గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాజ్యం పేర్కొన్నారు. రఘునాథపాలెం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న పంచాయతీ కార్మికల సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కన్వీనర్ పిట్టల మల్లయ్య, జేఏసీ నాయకులు రాందాస్, మంగీలాల్, రాజగోపాల్, మధు, నారాయణ, సైదులు, నెహ్రూ, సీతారాములు, లింగయ్య, ఉపేందర్ రామారావు, రేణుక, కళావతి, విజయలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ రూ.5వేలు వితరణ..

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జీపీ వర్కర్లకు కామేపల్లి జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ మంగళవారం మద్దతు ప్రకటించి వారి సమ్మెకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. జీపీ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, సర్పంచ్ కిన్నెర నాగయ్య, కవిరాజు, ఆలోతు మోహన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం జరగనివ్వొద్దు

ఖమ్మంఅర్బన్: ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అర్హులైన బీసీలందరికీ అందించాలని టీడీపీ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం డీఆర్వో శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి విచారణలో అధికార పార్టీ నాయకుల జోక్యం పెరిగినందున, అర్హులకు అన్యాయం జరగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులైన బీసీలందరికీ సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లాది హన్మంతరావు, కొండబాల కరుణాకర్, ఆరెం రామయ్య, కేతినేని హరీష్, నాగార్జునపు శ్రీనివాస్, చుండూరు రాజరాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, పృథ్వి, రావుట్ల సత్యనారాయణ, నున్నా నవీన్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



డీఆర్వోకు వినతి ఇస్తున్న నాయకులు

'బీఆర్‌ఎస్ నేతలకే ప్రభుత్వ పథకాలు'

ఖమ్మం సహకారనగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఆ పార్టీ ముఖ్య అనుచరులకే ప్రభుత్వ పథకాలు అందుతుండగా.. సామాన్యులకు న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావీద్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏది కూడా నెరవేర్చలేదని తెలిపారు. ప్రస్తుతం బీసీలకు రుణాల పంపిణీలో అవకతవకలు జరుగుతుండగా, అత్యధికంగా బీఆర్‌ఎస్ నాయకులు, ముఖ్య అనుచరులకే లబ్ధి జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో నాయకులు బానాల లక్ష్మణ్, మోజాహిద్ సయ్యద్ హుస్సేన్, అబ్బాస్ బేగ్, ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జావీద్

విద్యార్థులకు చేతన ఫౌండేషన్ చేయూత



బ్యాగులు అందజేస్తున్న ఎంపీటీసీ ఉపేందర్

కూసుమంచి: కూసుమంచి ఉన్నత పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని పలువురు విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యాన స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రవాస భారతీయులు నిగెళ్ల రవికుమార్, రేణుక దంపతుల సహకారంతో మండలంలో 200 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు సీతారామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విక్రమ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మైమూనా, ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డపనేని కృష్ణారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

నేలకొండపల్లి: మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై బి.సతీష్ కోరారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పలు పార్టీల నాయకులు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాన్ని నేరరహిత మండలంగా నిలిపేందుకు సహకరించాలని,అవాంఛనీయ సంఘటనలు జరిగితే సమాచారం అందించాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సైకు ఆఫ్ పార్టీ పాలేరు ఇన్‌చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ మొక్కను అందించారు. ఎస్సైను కలిసిన వారిలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు కనకప్రసాద్, రవి పాల్గొన్నారు.

నిర్బంధ భూ సేకరణ ఆపాలి

ఖమ్మంమయూరిసెంటర్/ రఘునాథపాలెం: బలవంతపు భూసేకరణను వెంటనే నిలుపుదల చేయాలని, హైవే భూ నిర్వాసితులకు సరైన పరిహారం చెల్లించాలని సీపీఎం, సీపీఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.నవీన్‌రెడ్డి ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కొదుమూరు, వందనం తదితర గ్రామాల్లో రైతులను నిర్బంధించి భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ఘటనలను నిలుపుదల చేయకపోతే రైతుల పక్షాన ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఒక పక్క రైతులతో చర్చిస్తున్నామని చెబుతూనే మరోపక్క దౌర్జన్యంగా పోలీస్ నీడలో సర్వే చేపట్టడం రైతులను అవమానించడమేనన్నారు. గ్రామాలకు గ్రామాలనే పోలీసులు అదుపులోకి తీసుకుని రైతులను బయటకు రానివ్వకుండా అడ్డుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులతో చర్చించాలని, సరైన పరిహారాన్ని అందించాలని వారు కోరారు.

మణిపూర్ అకృత్యాలకు కేంద్రానిదే బాధ్యత

ఖమ్మంరూరల్: మణిపూర్‌లో గత రెండు నెలలుగా జరుగుతున్న అల్లర్లకు మహిళలపై అకృత్యాలకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ అన్నారు. మంగళవారం మండలంలోని తెల్దారుపల్లిలో జరిగిన కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతి సభలో ఆమె మాట్లాడారు. నేటి ఆధునికయుగంలో మతాలు, వర్గాల పేరుతో మహిళలను వివస్త్ర చేసి ఊరేగించడం హేయమైన చర్య అన్నారు. సుప్రీంకోర్టు స్పందించే వరకు మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై ప్రధాని నోరు విప్పకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మణిపూర్‌లోని మహిళలకు అండగా దేశంలోని యువత, మహిళలు, నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పి.సావిత్రి, కె.సైదమ్మ, మొగిలిశెట్టి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన..

గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలు మంగళవారం కూడా దంచికొట్టింది. దీంతో పలు గ్రామాల్లోని చెరువులు నిండి.. వాగులు పొంగాయి. లోతట్టు ప్రాంతాలు, చేలు చేలు నీట మునిగాయి. కాగా, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు వాగుల వద్దకు ఎవరిని వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. రోజంతా వర్షం కురవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. నగరంలోని ప్రధాన రహదారులపైకి నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు.ఈ నేపథ్యంలో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



రోడ్డుపైకి చేరిన వరదతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



మున్నేరును పరిశీలిస్తున్న మేయర్ నీరజ, సుడా చైర్మన్, కేఎంసీ కమిషనర్ తదితరులు



జలమయమైన పాత సీపీఎం ఆఫీస్ గల్లీ



నేలకొండపల్లి: సింగారెడ్డిపాలెం పరిధిలోని గురుకులం చుట్టూ చేరిన వరద నీరు



నేలకొండపల్లి: రాజేశ్వరపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చుట్టుముట్టిన వరదనీరు



పాత బస్టాండ్ వద్ద రోడ్డు పైకి చేరిన వర్షపునీరు



కూసుమంచి: గంగాదేవి చెరువు అలుగు వద్ద కోతకు గురైన రహదారి



ఖమ్మంరూరల్: తెల్దారుపల్లి ఎస్టీ కాలనీలో..



ట్రాఫిక్‌ను మళ్లిస్తున్న పోలీసులు